వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన

• వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఖోగారే

మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఖోగారే

గోపాల్‌పేట, జూన్ 8: ఇరవై సంవత్సరాలకుపైగా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మదనాపురం శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఖోగారే అన్నారు. కేవీ కే దత్తత తీసుకున్న రేవల్లి మండలంలోని చెన్నారంలో శనివారం యూత్‌ఫర్ యాక్షన్ కృషి విజ్ఞాన కేంద్రం మహబూబ్‌నగర్ -1 ఆధ్వర్యంలో కేవీకే స్వర్ణోత్సవ వేడుక లు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఖోగారే మాట్లాడారు. కేవీకే రైతులను ఆధునిక వ్యవసాయం వైపు నడిపిస్తూ, వారి అభివృద్ధికి దోహదపడుతున్నట్లు తెలిపారు. రకరకాల క్షేత్ర ప్రదర్శనలు, శిక్షణా కార్యక్రమాల ద్వారా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు మస్తానయ్య, డాక్టర్ భవానీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో నిలిచిన వర్షపు నీరు

మైదానంలో నిలిచిన వర్షపు నీరు

వనపర్తి టౌన్, జూన్ 8: జిల్లా కేంద్రంలో కురిసిన చిన్నపాటి వర్షానికే పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నీరు నిలిచింది. జిల్లా కేంద్రంలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వేకువజాము నుంచి రాత్రి 10గంటల వరకు వివిధ దశలుగా వాకర్స్, క్రీడలు రోజువారీగా ఆడుతుంటారు. వర్షపునీరు వెళ్లేందుకు చిన్నపాటి రంధ్రాలు చేయకపోవడంతో నీరునిలుస్తున్నది. గతంలో భారీవర్షాలు వచ్చినా ఒక్కచుక్క నీరు కూడా నిలిచి ఉండేది కాదు. అధికారులు చొరవ చూపి తక్షణమే నీరు నిల్వ కుండా డ్రైనేజీలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 94 of 2024

Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Makthal Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. .....DISPUTANT
AND
P.Rehka & Others ....OPPONENTS No: 1 to 4

NOTICE

1.P.Rekha, W/o:Raja Gopal Reddy, Age: 38Years, Occ: Ladies Hostel Business, R/o: H.No: 5-98/3, Yelkur, Jogulamba Gadwal Dist. Ph:9985895815
2. P.Varalaxmi Devi, W/o: Venkatramulu, Age: 60 Years, Occ: Multi Purpose Health Asst at PHC Ieeja, Emp:1724523, R/o: H.No:40-40, Gajulavedi Ieeja, Jogulamba Gadwal Dist. Ph: 9985738634.
3.K.Raghavendra,S/o:K.Linga Rao, Age:36 Years Occ:Junior Line Man at Ieeja TSSPDCL Gadwal, Emp:1080775, R/o: H.No:5-29, Tanagala, Vadde pally, Jogulamba Gadwal Dist. Ph: 9912807128.
4.B.Raghupathi Naidu, S/o: Narsimulu, Age : 49 Years, Occ: Police Constable AR Gadwal Emp:1753987, R/o:H.No:7-11-22, Srinivasa Colony, Jogulamba Gadwal Dist. Ph: 9494627727.
.... OPPONENTS No: 1 to 4

Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 22-06-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 07-06-2024
Counsel for Disputant
Sd/- MOHAMMED.AVEZ, Advocate
H.No:1-6-61/F, Palsab Gutta, Mahabubnagar (Cell:9848234978)

పిడుగుపడి యువకుడి మృతి

• కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్, జూన్ 8: మండలం గుంటిపల్లికి చెందిన బోయ రాజు శుక్రవారం సాయంత్రం పొలం నుంచి ఇంటికి వెళ్తుండగా.. పిడుగుపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి బోయ రాజు పార్థివదేహాని కి పూలమాల వేసి నివాళులర్పించారు. అ నంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్‌నాయుడు, రఘువర్ధన్ రెడ్డి, మునిస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిన్న ఇంటర్ ఫలితాలలో అక్షర ప్రభంజనం
నేడు నీట్ ఫలితాలలో అక్షర జయభేరి

• కోచింగ్ తీసుకున్న 21 మందిలో 5 గురికి MBBS సీట్లు సాధించిన సంస్థ
• మెంటర్ పద్ధతిలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
552/720 సనాఫాతిమా
Reg.No.240410021484
IPE-2024 I Year B.PCలో
437/440 436/440 436/440 436/440
Longterm Classes Start from:10-6-2024
అక్షర జూనియర్ కళాశాల
IIT-JEE/NEET ACADEMY
రిలయన్స్ మార్ట్ పైన, న్యూటౌన్, మహబూబ్‌నగర్
9704411150, 9704611150

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC MEMO MISSING
నేను అనగా Mahamood Khan S/o Mahaboob Khan, Age: 43 Yrs. Occ: Business, Kalwakurthy Mdl., Nagarkarnool Dist., తేది:10-05-2024 రోజు మహబూబ్‌నగర్ వెళ్ళే బస్సులో నా యొక్క ఆధార్ కార్డ్, SSC Memo ఒరిజినల్ ఉన్న బ్యాగు పోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది సెల్ నంబర్‌కు సంప్రదించి తెలియజేయగలరు.
8328554274, 9985410413

HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★MVR రియాలిటి గ్రూప్ మహబూబ్‌నగర్ మరియు నాగర్‌కర్నూల్ నందు పని చేయుటకు Open Plots and Villas Sales Managers, Civil Engineers, Agriculture Diploma's and Accountants కావలెను.
సంప్రదించాల్సిన Contact No: 9849000978, 9391745197
.NT-MBNR

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

రాజీమార్గంతోనే కేసులు సత్వర పరిష్కారం

• జిల్లా న్యాయ సేవా సా ధికార కార్యదర్శి రజిని

వనపర్తి లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న సభ్యులు

గద్వాలలో లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధానన్యాయమూర్తి కె.కుషా

వనపర్తి టౌన్, జూన్ 8: జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. ఈ లోక్ అదాలత్‌లో భరణం కేసులు, సివిల్, క్రిమినల్, డ్రంక్‌అండ్ డ్రైవ్, చిన్న చిన్న తగాదా కేసులు, సెల్‌ఫోన్, ప్రిలిటిగేషన్, ట్రాఫిక్ చలాన్ల కేసులు మొత్తం 3,263 కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారం, న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సా ధికార కార్యదర్శి రజిని, సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీలత, జానకి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్ యాదవ్, ఉత్తరయ్య ఉన్నారు.

3,559 కేసులు పరిష్కారం

• జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.కుషా

గద్వాల అర్బన్, జూన్ 8: రెండు వర్గాల రాజీ ఒప్పందం మేరకే కేసులు పరిష్కారం అవుతాయని, కేసుల పరిష్కారం అనంతరం రెండు వర్గాలు సమన్వయంతో జీవితం సాగించాలని లోక్ అదాలత్ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.కుషా పేర్కొన్నారు. సుప్రీంకోర్టు అదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో 3018 క్రిమినల్, 13 సివిల్, 23 సైబర్ క్రైం, 2 బ్యాంక్ ప్రీలిటిగేషన్, 3 ప్రీలిటిగేషన్, విద్యుత్ పీఎల్‌సీ తదితర కేసులు మొత్తం 3,559 కేసులను ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి గంట కవితా దేవి, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్, పీపీలు, పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

అయిజ బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అలంపూర్, జూన్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఎంఈవో అశోక్‌కుమార్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఊట్కూరులో ఆయన సందర్శించి బడిబాటలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, సలీం, హెచ్‌ఎం వెంకటేశ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు

అయిజ, జూన్ 8 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో 'అమ్మఆదర్శ' పాఠశాలల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కార్పొరేట్ హంగులు కల్పిస్తున్నట్లు హెచ్‌ఎంలు పేర్కొన్నారు. శనివారం పట్టణంతోపాటు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

రాజోళి, జూన్ 8 : మండల కేంద్రంలో ఎంఈవో నరసింహులు ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఎమార్సీ భవనంలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను, 16,757 పుస్తకాలను పంపిణీ చేశామని ఎంఈవో నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్, సీఆర్పీ శాంతయ్య, మద్దిలేటి, కిరణ్ పాల్గొన్నారు.

గోపాల్ పేట్‌లో..

గోపాల్‌పేట, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శనివారం మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా గోపాల్‌పేట, రేవల్లి మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామాల్లోని బడిబయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

వనపర్తిలో పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

ఊట్కూరులో బడిబాట కార్యక్రమం

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ..

అయిజ, జూన్ 8 : లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. శనివారం మండల పరిధిలోని గద్వాల, అయిజ రహదారిలోని పెద్దవాగుపై హైలెవల్ వంతెన నిర్మాణ పనుల కారణంగా వాహనాలను బైపాస్ రోడ్డు గుండా మళ్లించారు. అయిజకు ఉప్పుసరఫరా చేసేందుకు ట్రక్కు వాహనం బైపాస్‌రోడ్డులో రాగా, వర్షం కారణంగా నీరు నిల్వ ఉండటంతో ఎక్కడ గోతులు ఉన్నాయోనని గ్రహించి పక్కకు తప్పించే క్రమంలో అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. పట్టణంలోని పెద్దవాగుపై చేపట్టిన హైలెవల్ వంతెన పనులు నత్తనడకన సాగుతుండటంతో బైపాస్‌రోడ్డులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. 6 నెలల్లో వం తెన పూర్తికావాల్సి ఉండగా, పనులు మందగించాయని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఆకతాయుల చేష్టలను నివారించాలి

పాఠశాలలో ఫ్లెక్సీని చించివేసిన ఆకతాయులు

అమరచింత, జూన్ 8: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రోజురోజుకూ ఆకతాయుల అగడాలు ఎక్కువై పోతున్నాయని, వారి అగడాలను నివారించేందుకు ప్రజలు తమకు సహకరించాలని హెచ్‌ఎం బలరాముడు, స్వామి, వెంకటన్న విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాబుద్ధులతోపాటు క్రీడారంగంలో ప్రవీణ్యం నేర్పి వారి ఉన్నతికి ఉపాధ్యాయులు కృషి చేస్తుంటే కొంతమంది ఆకతాయులు పాఠశాల లేని సమయంలో పాఠశాల రూంలకు ఉన్న తలుపులు, కిటికీలను ధ్వంసం చేసి అందులో బెంచీలను విరగ్గొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల పేర్లతోపాటు వారికి ఆర్థికసాయం అందించిన దాతల ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తే ఆకతాయులు చించివేశారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

కొత్తకోట, జూన్ 8: మండలంలోని ఏనుకుంట రిజర్వాయర్ కాల్వలో పడి ఎండీ ఇస్మాయిల్ (70)అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. వనపర్తి పట్టణానికి చెందిన ఇస్మాయిల్ కనిమెట్ట సమీపంలోని పిరమిడ్ డాబా వద్ద పాన్‌షాపులో పనిచేస్తున్నాడు. ఈనెల 5వ తేదీన విధులు ముగించుకొని వనపర్తికి వస్తున్నానని చెప్పి తన కుమారుడికి సమాచారం అందించాడు. శనివారం వాట్సాప్‌లో ఆ గ్రామానికి చెందిన కొందరు కాల్వలో మృతదేహం లభ్యం కావడంతో సోషల్ మీడియా ద్వారా వివిధ గ్రూపులకు చేర్చేలా చేయడంతో మృతుడి ఆనవాలు లభ్యమయ్యాయి. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా దవాఖానకు తరలించి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

బీచుపల్లిలో భక్తుల సందడి

ఇటిక్యాల జూన్ 8 : నడిగడ్డ ఇలవేల్పు బీచుపల్లి క్షేత్రములో శనివారం భక్తులు సందడి చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నెలరోజుల పాటు కొత్తకుండలో నైవేద్యం దాసంగాలు సమర్పించడం ఆనవాయితీ. శని సోమవారాల్లో స్వామివారికి దాసంగాలు సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తులరాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి రామన్‌గౌడ్ తదితరులు పర్యవేక్షించారు.

బీచుపల్లిలో స్వామివారిని దర్శించుకునేందుకు వేచిఉన్న భక్తులు

ఆలయంలో భక్తుల రద్దీ..

మల్దకల్, జూన్ 8: ఆదిశిలాక్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అర్చకులు రవిచారి, రమేషాచారి, మధుసూదన్‌చారి స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, బిందె సేవా, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో మల్దకల్, పెద్దొడ్డికి చెందిన భజన మండళ్లు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఆలయం కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సద్దలోనిపల్లిలో వెలిసిన కృష్ణస్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి ఏర్పాట్లు చేశారు.

జమ్ములమ్మ ఆలయ దాతలకు సన్మానం

వనపర్తి, జూన్ 8: పట్టణంలోని 23వ వార్డులోని జమ్ములమ్మ ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు శనివారం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆలయంలో భక్తులకు నీటి సౌకర్యార్థం బోరు వేయించిన కోట్ల శిరీషరవి, ప్రహరీ నిర్మాణానికి సహకరించిన సబ్బిరెడ్డి రవీందర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సబ్బిరెడ్డి యుగంధర్‌రెడ్డి, చెన్నారెడ్డి, జోహెబ్, రంగన్న, మండడి వెంకటస్వామి, నందిమల్లరాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

కొత్తకోట, జూన్ 8: మండలంలోని దత్తకోటిలింగేశ్వర ఆలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేశారు. పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కండక్టర్ శేఖరయ్య, మహేశ్వర్, అర్చకులు జగదీశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు మరణం తీరనిలోటు

అయిజలో రామోజీరావు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

అయిజ, జూన్ 8 : ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు తీరనిలోటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాతబస్టాండ్‌లో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాత్రికేయ రంగంలో చెరగని ముద్ర వేశారని, పత్రికా స్వేచ్ఛను, జర్నలిజం విలువలను కాపాడేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహయ్యశెట్టి, గోపాలకృష్ణ, భీమ్‌సేన్‌రావు, వెంకటేశ్‌యాదవ్, భగత్‌రెడ్డి, లక్ష్మన్నగౌడ్, అశోక్ పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జూన్ 8 : శాంతినగర్‌లో శనివారం రామోజీరావు మృతికి అభిమానులు శ్రద్ధాంజలి ఘటించారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆంజనేయులు, కో ఆప్షన్ మెంబర్ మైనొద్దీన్, యుగంధర్, చిన్ని బాబు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అక్షర యోధునికి నివాళి

వనపర్తి టౌన్, జూన్ 8: తెలుగు జర్నలిజం, విశ్వసనీయతకు నిదర్శనం రామోజీరావు అ ని, అక్షర యోధుడి మరణం జర్నలిజానికి తీరనిలోటని సాహితీ కళావేదిక అధ్యక్షుడు శంకర్‌గౌడ్, టీయూడబ్ల్యూజేఐజేయూ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్ననాయుడు పేర్కొన్నారు. ముందుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పత్రిక, తెలుగు భాషకు తీరని లోటన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఐజేయూ నాయకులు మాధవరావు, రవీందర్‌రెడ్డి, రమేశ్, నవీన్‌గౌడ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

పత్రికారంగానికి తీరనిలోటు

పాన్‌గల్, జూన్ 8: ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ మీడియా దిగ్గజం రామోజీరావు మృతి పత్రికారంగం, సమాజానికి తీరని లోటని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్ నాయక్, వెంకటయ్యానాయుడు అన్నారు. ఆయన చేసిన సేవలు అపూర్వమని, స్వతంత్రంగా ఎదగాలనుకునే వారికి ఆయన పత్రి కథనాల ద్వారా స్ఫూర్తిని అందించారని తెలిపారు.

పత్రికాధిపతికి నివాళి

వనపర్తి, జూన్ 8: బీఆర్‌ఎస్ పట్టణ నాయకుల ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ అశోక్, పరంజ్యోతి, కౌన్సిలర్ నాగన్నయాదవ్, గిరి, రహీం, రాము, యుగంధర్‌రెడ్డి, రమేశ్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

మూడోవిడుత ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్య సర్వే

వనపర్తి, జూన్ 8: జిల్లాలో జాతీయ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో మూడో విడుత ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు శనివారం ప్రకటనలో తెలిపారు. 30ఏండ్లు దాటిన వారి ఆధార్ కార్డు, ఆరోగ్య సమాచారం సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ఆశ కార్యకర్తలు ఇంటింటి వద్దకు వచ్చిన సందర్భంలో వారికి వివరాలను అందించాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఉచితంగా ఆందుబాటులోని ఆరోగ్య కేంద్రాల్లో ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు హైపర్ టెన్షన్, డయాబెటీస్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయిస్తారు. నిర్ధారణ అయిన కేసులకు సంబంధిత ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇస్తారు. అలాగే అనుమానిత బెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ ఉన్నవారిని జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న డే కేర్ క్యాన్సర్ సెంటర్‌కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. అక్కడ పరీక్షించి నిర్ధారణ అయిన కేసులకు హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేసుకోవాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

పెబ్బేరు, జూన్ 8: జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు పెబ్బేరు మండలం నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు రాజస్థాన్‌లోని అల్వార్‌లో నిర్వహించే 11వ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే సీనియర్ పురుషుల జట్టుకు జిల్లా నుంచి ఇద్దరు ఎంపిక కాగా, వారు పెబ్బేరు మండలానికి చెందిన వారే కావడం విశేషం. పెబ్బేరుకు చెందిన పార్థసారథి, పాతపల్లికి చెందిన లోకేశ్ ఈ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించనున్నట్లు జిల్లా టార్గెట్ బాల్ క్రీడాకారుల అసోసియేషన్ బాధ్యులు ఉమాశంకర్, వంశీ తెలిపారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

అమరచింత, జూన్ 8: వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఈనెల 10తేదీన ఉపాధిహామీ చట్టం, నిర్వహణలో సవాళ్లు అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున్న తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, మండలాధ్యక్షుడు శంకర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సదస్సు గోడపత్రికను విడుదల చేసి మాట్లాడారు. హైదారబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్, కేరళ ఎంపీ సదాశీవన్ తదితరులు హాజరవుతారని, కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిరుమల శ్రీనివాసులు, వెంకటేశ్, సతీశ్ ఉన్నారు.

20న నులిపురుగుల నివారణ దినోత్సవం

గద్వాల టౌన్, జూన్ 8: ఈనెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డీపీఎంవో మల్లికార్జున్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానలో శనివారం అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుంచి 19ఏండ్లలోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి ఇవ్వాలన్నారు. కడుపులో పేరుకుపోయిన నులిపురుగులను పూర్తిగా మాత్రలు నివారిస్తాయని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులపై సీహెచ్‌వో రామకృష్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మధుసూదన్‌రెడ్డి, వరలక్ష్మి, శివన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుకు దరఖాస్తు చేసుకోవాలి

పాన్‌గల్, జూన్ 8: మండలంలో మల్బరీ తోటల సాగుకోసం ఆసక్తిగల కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హార్టికల్చర్ అధికారి సురేశ్ శనివారం ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సిల్క్ సమగ్ర పథకం-2 ద్వారా జిల్లాలో 40 ఎకరాల్లో మల్బరీ తోటల సాగుకు అవకాశం ఉందన్నారు. మల్బరీ తోటల సాగుకోసం నీటి వసతి, షెడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యం ఉందన్నారు. జనరల్ కేటగిరీ రైతులు తమ వాటాగా 50శాతం రుసుం చెల్లిస్తే ప్రభుత్వ వాటాగా 50శాతం చెల్లిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులు తమ వాటాగా 35శాతం రుసుం చెల్లిస్తే ప్రభుత్వం 65శాతం అందిస్తుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసుబుక్, పాస్‌పోర్టు జిరాక్స్ పత్రాలతో మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఖిల్లాఘణపురం, జూన్ 8: మండల కేంద్రానికి చెందిన జంగం కాశన్న అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువనేత, సింగిల్‌విండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అగారం ప్రకాశ్, బాబు, యాదగిరి, అజీం, నారాయణ, కుర్మయ్య, సత్యనారాయణ, కృష్ణయ్య, శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటేశ్, చెన్నకేశవులు, శేషయ్య, సత్తిరెడ్డి, బాలు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చల్లబడిన వాతావరణం

గట్టు, జూన్ 8: మృగశిర కార్తె రావడంతో వాతావరణం చల్లబడుతుందనే నానుడి. ఇది ప్రతి ఏటా జరుగుతుండడం ఆనవాయితీగా వస్తోంది. కార్తె ప్రారంభం కావడంతో ఒకటి, రెండు రోజుల నుంచి వేడి తగ్గి చల్లదనం రావడం ప్రారంభమైంది. రోజులు గడిచే కొద్దీ వాతావరణం చల్లబడడం ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. కాగా ఎండల తీవ్రత తగ్గి చల్లని వాతావరణం ప్రారంభం కావడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కాగా తెల్లవారుజామున చలికూడా ప్రారంభమైంది. నిన్నమొన్నటి వరకు అందరూ చల్లనీళ్లతో స్నానం చేయగా, ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు కనబడుతోంది. చల్లనీళ్లతో కొంత ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. తాగునీటి వినియోగం కూడా తగ్గే సూచనలు కనబడుతున్నాయి. ఎండల తీవ్రత తగ్గుతుండడం అందరినీ ఆనందింపజేస్తోంది.

అందుబాటులో వరి విత్తనాలు

అయిజ, జూన్ 8 :తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన ఆర్‌ఎన్‌ఆర్, సోనామసూరి వరి విత్తనాలు పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని చైర్మన్ మధుసూదన్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. 25 కేజీల ఆర్‌ఎన్‌ఆర్ వరి ప్యాకెట్ ధర రూ. 1094, 25 కేజీల సోనామసూరి ప్యాకెట్ ధర రూ.1083కు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలతో సంప్రదించాలని సూచించారు. కార్యాలయంలో చెల్లించిన రసీదుతోపాటు ప్యాకెట్‌కు ఉండే గ్యారెంటీ కార్డును రైతులు భద్రపర్చుకోవాలని సూచించారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

పాన్‌గల్, జూన్ 8: వానకాలంలో రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేణు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాలం చెల్లిన విత్తనాలు దుకాణంలో ఉంటే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ప్రతి విక్రయానికి సంబంధించి రసీదులు ఇవ్వాలని, లేబుల్, ప్యాకింగ్ లేని విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.